Namasthe Telangana Dt- 22/01/14



ఉప్పల్‌లో సిద్ధమవుతున్న మెట్రో స్టేషన్

# ఉప్పల్ మెట్రో డిపో

# రెడీ..

సెంటర్ స్ప్రెడ్ లో..

మెట్రో రైల్ సేవలు వీలైనంత త్వరగా నగరవాసులకు అందించేందుకు అధికారులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ప్రాజెక్టులో భాగంగా ఉప్పల్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రధాన డిపో పనులు దాదాపు పూర్తికావొచ్చాయి. నాగోల్ స్టేషన్ మెయిన్‌లైన్ నుంచి డిపోకు లింకేజీ పనులు మాత్రమే మిగిలిఉన్నాయి. ఇది పూర్తయితే ప్రాజెక్టులో మొదటి, ప్రధాన ఘట్టం విజయవంతమైనట్టే. ఇక ఈ డిపో కేంద్రంగానే కారిడార్-3లోని రైల్ సిస్టమ్స్, ఇంజినీరింగ్, వాహనాల, మెట్రో రైళ్ల నిర్వహణను చేపట్టనున్నారు. మూడు కారిడార్లకు సంబంధించిన రైళ్ల ఫిట్‌నెస్ టెస్ట్, రైళ్ల క్లీనింగ్ సెక్షన్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ అవసరాల కోసం డిపోలోనే ప్రత్యేకంగా సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. అన్ని సవ్యంగా సాగితే ఏప్రిల్ చివరివారంలో ట్రయల్ రన్ కోసం మూడు బోగీలతో కూడిన ట్రైన్ నగరానికి చేరుకుంటుంది. దీనిని ఇండియన్ రైల్వే అధికారులు ముందుగా పరీక్షించిన తర్వాత ఉప్పల్ డిపోలోనే ప్రాథమికంగా ట్రయల్ రన్ నిర్వహిస్తారు. సుమారు 14నెలలు టెస్ట్ డ్రైవ్ కొనసాగుతుంది.

Namasthe Telangana Dt 22/01/13.





ఉప్పల్ మెట్రో డిపోలో నిర్మాణాలు

సిటీబ్యూరో, టీమీడియా :

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్‌లో కీలకంగా మారిన ఉప్పల్ డిపో పనులు దాదాపు పూర్తికావొచ్చాయి. ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 15 శాతం పనులను ఈ నెలాఖారులోగా పూర్తి చేయాలన్న కృతనిశ్చయంతో ఇంజినీర్లు, అధికారులు పని చేస్తున్నారు. డిపోలో ట్రాక్ నిర్మాణంతో పాటు, ప్లాట్‌ఫాంలు, విద్యుత్ లైన్లు, సిగ్నలింగ్ వ్యవస్థలను ఇప్పటికే ఏర్పాటు చేశారు. నాగోలు వద్ద గల మొదటి పిల్లర్ నుంచి మొదలుకానున్న కారిడార్‌కు లింకేజీ పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయి. డిపో నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి సుమారు 1200 మంది కార్మికులు, సాంకేతిక నిపుణులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఈ మార్గంలోని సర్వే ఆఫ్ ఇండియా స్టేషన్ నుంచి హబ్సిగూడ స్టేషన్ వరకు నాలుగు కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ట్రాక్ నిర్మాణంతో పాటే హబ్సిగూడ, ఎన్‌జీఆర్‌ఐ, సర్వే ఆఫ్ ఇండియా, ఉప్పల్ స్టేషన్లు 50 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ట్రాక్ నిర్మాణం ముగించిన వెంటనే విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఆదే రూట్లో విద్యుత్ స్తంభాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఈ డిపో కేంద్రంగానే కారిడార్ 3లోని మెట్రో రైళ్ల నిర్వహణ, రైల్ సిస్టమ్స్, ఇంజినీరింగ్, వాహనాల నిర్వహణను చేపడతారు. వర్క్‌షాపు కూడా ఇక్కడే

# ఉప్పల్ మెట్రో డిపో రెడీ..

- కొరియా కార్లు రాగానే ఇక్కడే ట్రయల్ రన్
- ఫిట్‌నెస్ టెస్ట్ తర్వాతే ట్రయల్‌కు అనుమతి
- శరవేగంగా ట్రాక్ పనులు...
- మిగిలింది డిపో నుంచి మెయిన్ లైన్‌కు లింకేజీ మాత్రమే



ఉప్పల్-హబ్సిగూడ మార్గంలో పూర్తైన ట్రాక్

ఏర్పాటు కానుంది. ఈ వర్క్‌షాప్‌లో మెకానికల్, మరమ్మతులు లాంటి పనులను చేపడతారు.

**డిపోలో ఏర్పాటవుతున్న విభాగాలు...**

ఆటోమెటిక్ ట్రేయిన్ వాష్ ప్లాంట్, తనిఖీ, పర్యవేక్షణ, వర్క్‌షాప్ బే, డిపో కంట్రోల్ సెంటర్, కవర్డ్, ఓపెన్ స్టాబ్లింగ్ లైన్లు, వసతుల నిర్వహణ సౌకర్యాలు, ఎలక్ట్రానిక్ రిపేర్ షాపులు, వీల్ ప్రొఫైలింగ్ లేత్, ట్రైనింగ్, కాన్ఫరెన్స్ రూమ్స్‌లను డిపోలో ఏర్పాటు చేయనున్నారు. ఆయా విభాగాల కోసం ప్రత్యేకంగా షెడ్‌లు, ట్రాక్‌లు, బేలు ఏర్పాటు చేశారు. డిపో కేంద్రంగానే ట్రైన్ ఇంటిగ్రేటేడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా డిపోల నుంచి రైళ్ల రాకపోకలను నియంత్రిస్తారు. రైళ్ల నిర్వహణ కోసం, ఆపరేటింగ్, సిగ్నలింగ్ వ్యవహారాలు పర్యవేక్షించేందుకు ఉప్పల్ డిపోలో ప్రత్యేక ట్రాక్‌ను నిర్మించారు. ఈ ట్రాక్ నుంచి మెయిన్ ట్రాక్‌కు అనుసంధానం చేసేందుకు పనులు కొనసాగుతున్నాయి.

**ఉప్పల్‌లోనే ట్రయల్ రన్...**

ఏప్రిల్ చివరివారంలో కొరియా నుంచి మూడు బోగీలతో కూడిన ట్రైన్ హైదరాబాద్‌కు రానుంది. కొరియాకు చెందిన హ్యుందాయ్ రోటమ్ సంస్థ నుంచి దీనిని కొనుగోలు చేస్తున్నారు. మొదటి దశలో 57 రైళ్లను కొరియా నుంచి దిగుమతి చేసుకోనున్నారు. ఒక్కో ట్రైన్‌కు 3 బోగిల చొప్పున మొత్తం 171 కార్లను సమకూర్చుతున్నారు. వీటిని భవిష్యత్‌లో ఆరు కార్లకు విస్తరించే అవకాశం ఉంది. మూడు కార్లలో 965 మంది ప్రయాణికులు కూర్చోవడానికి వీలుంటుంది. కాని 40 మంది మాత్రమే కూర్చోవచ్చు. ఈ ట్రైన్ వచ్చిన తర్వాత టెస్టింగ్ కోసం ఇండియన్ రైల్వే అధికారులకు అప్పగిస్తారు. వారు పరీక్షించిన తర్వాత



**ట్రాక్ వివరాలు...**

| | |
|---|---|
| ట్రాక్ గేజీ | : 1435 మిల్లీ మీటర్లు |
| డిజైన్ చేసిన వేగం | : గంటకు 90 కిలో మీటర్లు |
| గరిష్ఠ వేగం | : గంటకు 80 కిలో మీటర్లు |
| కనిష్ఠ వేగం | : గంటకు 33 కిలో మీటర్లు |
| ఎంత లోడ్ వేయవచ్చు | : 17 టన్నుల సామర్థ్యాన్ని మోయగలవు |



ఉప్పల్ డిపోలో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్

ఉప్పల్ డిపోలో ప్రాథమికంగా ట్రయల్ రన్ నిర్వహిస్తారు. డ్రైవర్ లేకుండా ఆటోమెటిక్‌గా ఈ ట్రైన్ నడవనుండటంతో ఆయా స్టేషన్లు, వాటి మధ్య దూరాలను బట్టి సాఫ్ట్‌వేర్‌ను సెట్ చేస్తారు. సాఫ్ట్‌వేర్ నిర్దేశించిన ప్రకారం ట్రైన్ నడుచుకుంటుందా...? లేదా... ? అనేది పరిశీలిస్తారు. పీక్ అవర్స్‌లో ప్రతి మూడు నిమిషాలకు ఒక ట్రైన్, మిగిలిన సమయాల్లో ప్రతి 15 నిమిషాలకు ఒకటి చొప్పున నడుపుతారు. ప్రతీ స్టేషన్‌లో 20 సెకండ్లపాటు ట్రైన్ ఆగుతుంది. డ్రైవర్ లేకుండా నడవనుండటంతో మొదటగా ఉప్పల్ డిపోలోనే సుమారు 14 నెలల పాటు టెస్ట్ డ్రైవ్ నిర్వ

**ఫిట్‌నెస్ టెస్ట్ ఇక్కడే...**

రైళ్లు ప్రయాణం ముగించుకున్న తర్వాత ప్రతీసారి డిపోలకు చేరుకుంటాయి. అక్కడ ప్రతీ ట్రైన్‌కు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తియిన తర్వాతే ట్రైన్లను తిరిగి ట్రాక్‌మీదికి పంపిస్తారు. మూడు కారిడార్లలోని రైళ్లన్నింటికీ ఉప్పల్ డిపోలోనే ఫిట్‌నెస్ టెస్ట్‌లు నిర్వహించే అవకాశం ఉంది. మియాపూర్ డిపో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత అక్కడ కుడా ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహణకు ఏర్పాటు చేస్తారు. ట్రైన్ల మెయింటనెన్స్, సమయ పాలన సవాల్‌తో కూడిన విషయం కావడంతో తగు జాగ్రత్తల తర్వాతే పట్టాలెక్కించనున్నారు.

**ట్రైన్ల క్లీనింగ్...**

ట్రైన్లు నిర్దేశించిన ప్రయాణం తర్వాత డిపోలకు చేరుకుంటాయి. డిపోకు వచ్చిన ప్రతీసారి ప్రయాణికుల సౌకర్యం కోసం క్లీన్ చేస్తారు. ట్రైన్లను నిత్యం పరిశుభ్రం చేయడానికి ఇక్కడే ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. రైళ్లు తిరిగి డిపోకు వచ్చిన తర్వాత ఆటోమెటిక్ ట్రైన్ వాష్ ప్లాంట్‌కు తరలించి శుభ్రపరుస్తారు. వాషింగ్ కోసం, క్లీనింగ్ కోసం ప్రత్యేకంగా డిపోలో విభాగాలు ఏర్పాటు చేస్తున్నారు.

**విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాట్లు..**

కారిడార్ 3లోని 28 కిలోమీటర్లు, 23 స్టేషన్లకు సరిపడా విద్యుత్ సరఫరాను కూడా ఉప్పల్ డిపో నుంచే అందించనున్నారు. దీని కోసం ఉప్పల్ డిపోలోనే ప్రత్యేంగా సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. ప్రతీ స్టేషన్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు 33/ 0.415 కిలో వాట్ల సామర్థ్యంగల రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ప్రత్యేంగా హైటెన్షన్ ఫీడర్‌లను నిర్మిస్తున్నారు.